Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 146 | Tuesday : 20.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :146 | మంగళవారం : 20.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

# జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

- దీపం లబ్దిదారుల ఖాతాలో ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము
- ప్రభుత్వ పథకాలు, సేవలపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుంది
- అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలి
- దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో జూన్ 12 తరువాత ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, వివిధ ప్రభుత్వ సేవలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. ప్రతివారం నాలుగు శాఖల పరిధిలో పథకాలు, సేవలపై ప్రజలనుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను సమీక్షిస్తున్న సీఎం... రేషన్, దీపం, ఎపిఎస్ఆర్టీసీ, పంచాయతీ సేవలపై వెల్లడైన ప్రజాభిప్రాయాలను పరిశీలించారు. ఈ శాఖల పరిధిలో అమలు అవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూ ఆర్ కోడ్ వంటి విధానాల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ అభిప్రాయాలపై సిఎస్, సిఎంవో సెక్రటరీలతో ముఖ్యమంత్రి చర్చించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావొస్తుందని... అన్ని శాఖల్లో ప్రభుత్వ పనితీరు, ప్రజా సేవల విషయంలో పూర్తి స్థాయి సంతృప్తి కనిపించాలని సిఎం అన్నారు. కొన్ని శాఖల్లో మార్పు వచ్చిందని... అయితే ఆర్టీసీ వంటి చోట్ల ఇంకా సేవల్లో నాణ్యత పెరగాల్సి ఉందని సిఎం అన్నారు. - మిగతా3లో



అందాల పోటీలే కాదు..

# అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం
- ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇది
- రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

# ప్రమాదంలో పాలిటిక్స్

- ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు
- పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు
- ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు
- అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు.




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

ప్రమాదం అనేది తెలియకుండానే జరుగుతుంది. కానీ ప్రమాదంలోనూ రాజకీయాన్ని వెతుక్కునే వారు నేతలు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు. పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు. కానీ మన రాజకీయ నేతలున్నారే.. వారికి పొలిటికల్ పుడ్డు కావాలి. ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు. అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు. వారి హయాంలో జరిగిన ప్రమాదాల సంగతిని మాత్రం గుర్తుకు రావు. ప్రమాద స్థలిని సందర్శించి ప్రభుత్వ వైఫల్యం అంటూ గొంతెత్తి అరవడం రాజకీయ నేతలకు ఒక ఫ్యాషన్ గా మారింది. ప్రమాదం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బాధితులకు అండగా నిలవాలి. - మిగతా3లో



# జూన్ 2న గిరిజన యువతకు 1000 కోట్లు మంజూరు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అచ్చంపేట**

తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవానికి భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గము లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో అయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి. నల్లమల డిక్లరేషన్ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు - మిగతా3లో

# మేం పాక్‌కు ముందే చెప్పలేదు



- ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చాం
- దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుంది
- రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు




# పీఎం ఆవాస్ యోజన గడువు పొడిగింపు

- 'మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' నిర్ణయం
- జూన్ 25, 2015న ప్రారంభించిన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన అర్బన్
- మంజూరైన ఇళ్లను పూర్తి చేయడానికి ఎక్కువ సమయం
- పట్టణ ప్రాంతాల్లో అర్హులైన ప్రజలు ఇళ్లను నిర్మించుకోవడానికి కేంద్ర సహాయం అందించే స్కీమ్.

# ముందస్తు బెయిల్ ఇవ్వండి

- అక్రమ మైనింగ్ కేసులో హైకోర్టును ఆశ్రయించిన వల్లభనేని వంశీ
- విచారణ నేటికి వాయిదా



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అక్రమ మైనింగ్‌పై గన్నవరం పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హైకోర్టులో సోమవారం అత్యవసరంగా హౌస్‌మోషన్ పిటిషన్ వేశారు. దీనిని హైకోర్టు చేపట్టి.. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు ఉత్తర్వులు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని విజయవాడ రూరల్, బాపులపాడు గన్నవరం మండలాల పరిధిలో వంశీ అక్రమ మైనింగ్‌కు పాల్పడి ప్రభుత్వ ఖాజానాకు రూ. 195 కోట్ల నష్టం చేశారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌శాఖ తేల్చింది. దీనిపై గన్నవరం పోలీసులు ఈనెల 14న కేసు నమోదు చేశారు. వంశీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆయన తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై అర్ధరాత్రి కేసు నమోదు చేశారన్నారు. ప్రతీ కేసులోనూ ఎంఎండీఆర్ యాక్ట్‌ను చేరుస్తున్నారన్నారు. కిడ్నాప్ కేసులో బెయిల్ మంజూరయ్యాక ఫేక్ పట్టాల కేసుపై తిరిగి దర్యాప్తు జరిపి ఆ కేసులో అరెస్ట్ చేశారన్నారు. ప్రస్తుత కేసులో పీటీ వారెంట్ జారీచేస్తే ముందస్తు బెయిల్ పిటిషన్ నిరర్థకమవుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌పై కేసు నమోదులో చట్టనిబంధనలు పాటించామన్నారు. ఫేక్ పట్టాల జారీ కేసులో పిటిషనర్ మొదటి నిందితుడిగా ఉన్నారన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక చార్జిషీట్‌లో పేరు చేర్చకుండా పిటిషనర్ దర్యాప్తు అధికారిని ప్రభావితం చేశారన్నారు.సంబంధిత మేజిస్ట్రేట్ నుంచి అనుమతి తీసుకుని తిరిగి నిందితుడిగా చేర్చామన్నారు. ఈ దశలో న్యాయమూర్తి పీటీ వారెంట్‌పై ఆరా తీశారు. వివరాలు సమర్పించేందుకు పీపీ సమయం కోరారు. సాయంత్రం 6 గంటలకు తిరిగి విచారణ ప్రారంభమయ్యాక పీటీ వారెంట్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడిందని పీపీ కోర్టుకు నివేదించారు.ముందస్తు బెయిల్‌తో పాటు పీటీ వారెంట్ కోసం ఒత్తిడి చేయకుండా పోలీసులను నిలువరించాలంటూ వేసిన అనుబంధ పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు..



# హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు
- విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ
- న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలి

### ఐఐటి తిరుపతిలో పరిశోధనా పద్ధతి

## మల్టీవేరియేట్ డేటా విశ్లేషణపై వర్క్‌షాప్



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే19:**
శ్రీకాళహస్తి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతిలోని హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం. పరిశోధనా పద్ధతి, మల్టీవేరియేట్ డేటా విశ్లేషణపై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను మే19-23, 2025 వరకు నిర్వహిస్తోంది. ఈ వర్క్‌షాప్‌ను నేడు హెచ్.ఎస్. ఎస్ విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్ బహినిపతి సమక్షంలో ఫ్యాకల్టీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ ముత్తుకుమార్ పళనిసామి ప్రారంభించారు. ఐఐటి క్యాంపస్‌లో జరిగే ఈ ఐదు రోజుల కార్యక్రమానికి యాభై మందిపైగా హాజరయ్యారు. ఇందులో పాల్గొనేవారు, ఎక్కువగా పీహెచ్‌డీ పరిశోధనా విద్యార్థులు, దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాకల్టీ సభ్యులు హాజరవుతున్నారు. అంతే కాక ఇంజనీరింగ్, నిర్వహణ, లైఫ్ సైన్సెస్, హ్యూమానిటీస్‌తో సహా విభిన్న నేపథ్యాలకు చెందిన వారు ఉన్నట్టు తెలిపారు. సెషన్‌లను ఐఐటి ఫ్యాకల్టీ సభ్యులు నిర్వహిస్తారు. ఈ వర్క్‌షాప్‌ను ఐఐటి తిరుపతిలోని హెచ్.ఎస్.ఎస్ విభాగ అధ్యాపకసభ్యులు డాక్టర్ వనీత్ కశ్యప్, డాక్టర్ విష్ణు సి.రాజన్ సమన్వయం చేస్తున్నారు.

### స్థానిక సంస్థల్లో

## కూటమి నాయకులు గెలిచి తీరాలి

గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలి
నాయకులు సమన్వయంతో సమిష్టిగా కలిసి పని చేయాలి
నాయకులు ఆర్థికంగా, రాజకీయంగా
బలోపేతం చేయడానికి పార్టీ అండగా ఉంటుంది
పదవి వచ్చినా రాకపోయినా క్రమశిక్షణతో పనిచేయాలి
బతికినంత కాలం ఎన్టీఆర్ ఆశయాల కోసం పని చేస్తా
కడపలో జరిగే మహానాడు పండుగను విజయవంతం చేయాలి
నియోజకవర్గ మినీ మహానాడులో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 19:**
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు వందకు వందశాతం గెలిచి తీరాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమ వారం నియోజకవర్గ టిడిపి మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులను దేశించి ఆయన ప్రసంగించారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు నాయకుడు కృషి చేయాలి అన్నారు. ఇక పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు చురుగ్గా పాల్గొనాలని నాయకులు సమన్వయంతో సమిష్టిగా కలిసి పనిచేసి ప్రభుత్వ పథకా లను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని త్వరలో తల్లికి వందనం, ఉచిత బస్సులతో పాటు అంచలంచెలుగా అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే ఎన్ని ఇబ్బందులు ఉన్నా బాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తు న్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని నాలుగేళ్లు ప్రజలకు మంచి చేసి మీరు బలపడాలి... మీరు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు. నాయకులను అధికంగా రాజకీయంగా బలోపేతం చేయడానికి పార్టీ అండగా ఉంటుందని ఇక నామినేటెడ్ పదవులు వచ్చినా రాకపోయినా క్రమశిక్షణతో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేయాలని అటువంటి వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో హంద్రీనీవా లైనింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, ఈఏపీ మరియు ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. రాజకీయాల్లో అవకాశాలు వస్తూఉంటాయని గ్రామస్థాయి నుంచి మంత్రి దాకా ఎదగడానికి తనకు ఎన్టీఆర్ మరియు బాబు కల్పించిన అవకాశమే కారణమని పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉంటానన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్ ఆశయ సాధన కనుగుణంగా బతికినంత కాలం పని చేస్తానని పేర్కొన్నారు. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న మహానాడు పండుగకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతనికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నేతలు కార్యక్రమా న్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ జయప్రకాష్, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, కుట్టి, సోమశేఖర్ గౌడ్, ఆనంద్, నాగరాజు రెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు ఆర్.వి. బాలాజీ, రామచంద్ర నాయుడు, విజయ భాస్కర్ రెడ్డి, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం గౌడుచౌడప్ప, చెంగారెడ్డి, ముబారక్, మహిళా నాయకురాళ్లు శివకుమారి, ప్రమీల, పర్వీన్ చంద్రకళ, తదితరులు ఉన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 19:**
అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్నటువంటి జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్య దర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ టిడిపిశ్రేణులతో మినీమహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటిసారి కడపగడ్డపై నిర్వహిస్తున్న మహానాడుతో రాయలసీమలో నూతనోత్సవాన్ని నింపుతుందని,చరిత్రలో నిలిచిపోయేలా పశువు పండగ జరుగుతుందన్నారు. ఈ నెల 27,28,29 మూడు రోజుల పాటు కడపవేదికగాజరిగే మహానాడుతో రాయలసీమ రూపురేఖలు మారలు ఉన్నాయని, పసుపు సైనికుల అంబరాన్ని అంటే సంబరాల కార్యక్రమానికి నియోజవర్గంలోని 6 మండలాల పరిధిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు క్షేత్రస్థాయిలో తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ స్థాయిలో టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అనుబంధసంఘాలు, మహిళాసంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ మరియు ఐసిటి అకాడమీ ఆధ్వర్యములో

# ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 19:**
కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, ఐసిటి అకాడమీ ఆధ్వర్యములో ఇంటర్నెట్ అఫ్ థింగ్స్ అనే అంశంపై, వారం రోజులపాటు నిర్వహించే ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో మే19వ తేదీ సోమవారం నుండి ప్రాంభమయినది. ఈ కార్యక్రమానికి కేఈసి వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్, ముఖ్యఅతిథిగా హాజరయినారు. ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి మన జీవితాన్ని చాలా సులభతరం చేస్తోందిని ఈరోజు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ గురించి చాలా తక్కువ మందికి తెలుసు అని. భవిష్యత్తులో ఈ టెక్నాలజి మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కానుందని , ఇందుకు సంబంధించి ఎన్నో పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మన జీవన విధానంలో పెను మార్పు కనిపిస్తుందని తెలిపారు . ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఒక కొత్త రకమైన టెక్నాలజి, ఈ టెక్నాలజి ఎలా పని చేస్తుంది అని అధ్యాపకులుగా మీరు తెలుసుకోవడం ఆవశ్యమని తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనేది టెక్నాలజీ డేవలప్మెంట్, దీనిలో నెట్‌వర్కింగ్ ద్వారా ఎన్నో గాడ్జెట్‌లు కనెక్ట్ చేయబడతాయని, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ని ఐఓటి అని కూడా అంటారని. దీని ద్వారా అన్ని గాడ్జెట్‌లు ఒకదానితో ఒకటి కనెక్ట్ అవుతాయి ఇంకా డేటా ఒకదానితో ఒకటి మార్పిడి చేసుకుంటాయని, ఇంకా అన్ని డివైజెస్ మధ్య ఇంటెగ్రేషన్ తెస్తుందని ,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రాకతో భవిష్యత్తులో స్మార్ట్ హెూమ్‌లు ఉంటాయని ఇందులో అన్ని డివైజెస్ ఒకదానితో ఒకటి అను సంధానించ బడతాయని తెలిపారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఐసీటీ అకాడమీ రీజినల్ మేనేజర్, నగేష్ మాట్లాడుతూ



ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే పదాన్ని మొదట కెవిన్ ఆష్టన్ ఉపయోగించారని , భవిష్యత్తులో పెద్ద కంపెనీలు కూడా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో నడుస్తాయని . ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ రాకతో మన పని చాలా సులభం అవుతుందని, ఈ టెక్నాలజీ రాకతో మన జీవ న ప్రమాణాలు కూడా చాలా ఉన్నతంగా ఉంటాయని అంతే కాక ఈ టెక్నిక్‌లో చాలా ప్రతికూలతలు కూడా ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో, ప్రతిదీ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో, వ్యక్తిగత గోప్యత పబ్లిక్ చేయబడే ప్రమాదం కూడా గణనీ యంగా పెరుగుతుంది. అంతే కాకుండా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత ప్రజల ఉద్యోగాలు కూడా పెద్ద ఎత్తున పోయే అవకాశం ఉందని తెలిపారు. కనుక అధ్యాపకులు ఐఓటిని అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఐసిసటీ అకాడమీ టెక్నికల్ కె.శివ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్, సుధా కరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా .ఎస్.భాస్కరన్, ఆర్&డ్ విభా గాధిపతి డా.జి. ఎన్.కోదండరామయ్య ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.జయకుమార్, వివిధ విభాధిపతులు, ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

### పిడుగు పడి ఇల్లు కోల్పోయిన

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వి.ఎం.థామస్



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 19:**
వెదురుకుప్పం మండలం మొండివెంగనపల్లె పంచాయతీ బండమీదఇండ్లలో ఉన్న శ్యామల, గంగాధర్ కుటుంబంపై శనివారం రాత్రి పిడుగుపడి ఇల్లుధ్వంసమై ఆస్తినష్టం సంభవించడంతో వెదురుకుప్పం మండలం టిడిపి నేత క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్‌కి తెలియజేయడంతో థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం టిడిపి నేత మోహన్ మురళి, బూత్ కమిటీ కన్వీనర్ పోటుగారి శ్రీధర్‌లు బాధిత కుటుంబానికి బియ్యం, బట్టలు మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు థామస్ బాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి రెడ్డి, పేట స్వామినాథరెడ్డి మధుసూదన్ రెడ్డి తిరుమలయ్య హరినాథ్ బండమీదఇండ్లు పెద్దలు యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం 80 సంవత్సరాల వృద్ధురాలు పై మనుమడు దాడి



**గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే19:**
గంగవరం మండలం కీళ్లపట్ల పంచాయతీ గాంధీనగర్‌కు చెందిన 80 సంవత్సరముల వృద్ధురాలిపై మనుమడు మహేంద్ర కొడవలితో దాడి చేయగా వృద్ధురాలకు గాయాలు పాలై పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు కాలికి గాయం కాగా పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 34 కుట్లు పడ్డాయని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి ఆమెకు ఒక ఎకరం పొలం ఉందని ఆ పొలం తనకు చెందుతుందని పలుమార్లు అధికారుల దగ్గర మొరపెట్టుకున్నారు అదేవిధంగా అధికారులు అతనికి చందదని వారు చెప్పిన చెందదని వారు చెప్పిన అతను వినకుండా పలుమార్లు వృద్ధురాలు పై దాడి చేయగా గంగవరం పోలీస్ స్టేషన్ లో ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మార్వో దగ్గర బాధితులు పలుమార్లు మొరపెట్టుకోగా వారు వచ్చి ఇది ఆమెకి చెందిన భూమే నీకు చెందదు అని చెప్పడంతో వృద్ధురాలు పై కక్ష పెంచుకొని ఆమెపై హత్యాయత్నం చేసినట్లు బాధ్యురాలు వాపోయింది, అదేవిధంగా ఈ ఘటనపై గంగవరం పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. దీనిపై మాకు తగు న్యాయం చేయాలని బాధితులు బోరున విలపించారు.

### ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకి

## అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే19:**
అన్నమయ్యజిల్లా పీలేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు జిల్లా విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీని వాసులు,సత్యాల రామకృష్ణలు మర్యాద పూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం ఎస్పీతో పాలకుంట శ్రీనివాసులు సత్యాల రామ కృష్ణాలు జిల్లాలో జరుగు తున్న పరిణామాలపై అందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి అలసత్వం లేకుండా అట్రాసిటీ కేసుల్లో చార్జిషీట్ లను నిర్ణీత కాలవ్యవధిలో దాఖలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 19:**
చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఎఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 38 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారు లను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీని, డి.ఎస్పీని కలిసి తమ సమస్యలను వినిపించారు. ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 38 ఫిర్యాదులు అందాయి,వాటి వివరాలు. చీటింగ్ - 3, కుటుంభ తగాదాలు -7, వేదింపుల - 5, ఇంటి తగాదాలు - 4, భూ తగాదాలు -12, డబ్బు తగాదాలు -5, దారి తగాదాలు - 2, .ఫిర్యాదులన్నింటి పై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశిం చిన గడువు లోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.

## ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటన

### ముందస్తు ఏర్పాట్లపై పరిశీలించిన

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 19:**
ఈనెల 21న కుప్పంలో ప్రసిద్ధిగాంచిన అత్యంత వైభవంగా నిర్వహించే తిరుపతి ప్రసన్న గంగమాంబ గంగ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు. అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్ నందు హెలిపాడ్‌లో బ్యారికేటింగ్ ఏర్పాటు, గ్రౌండ్‌లో శానిటేషన్ నిర్వహణ, సంబంధిత అంశాలపై చర్చించారు. అనంతరం పాతపేటలో వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద అమ్మ వారికి. ముఖ్యమంత్రి పట్టు వస్రాలు సమర్పించడంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ మరియు ఏం ఎల్ సి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి లు ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు తో చర్చించారు. ఈ ఏఎస్ఎల్ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఏఆర్ డిఎస్ పి.మహబూబ్ బాషా,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు సంబంధిత అధికారులు.

## ఉచిత వేసవి శిక్షణ తరగతులకు విశేష స్పందన.



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 19.**
వీ.కోట పట్టణంలోని గ్రంథాలయం కార్యాలయంలో సోమవారంరోజు నిర్వహించ తలపెట్టిన ఉచిత వేసవి శిక్షణ తరగతులను విద్యార్థినీ విద్యార్థుల కోసం సెలవులలో సార్థకంగా గడపాలనే లక్ష్యంతో నిర్వాహకులు వేసవి శిక్షణ ఉచిత తరగతులు నిర్వహించబడుతున్నారు. సోమవారం రోజు ఉదయం 8 గంటల నుండి11గంట ల వరకు తరగతులు నిర్వహించడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ కథల పుస్తకాలు సాధారణ జ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్ యోగ డ్రాయింగ్ ఆటల పోటీలు పాటలు వంటి పలు అంశాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో నేర్చుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధిచేయడమే ఈ తరగతుల యొక్క ప్రధాన ఉద్దేశంఅని ఈ అవకాశాన్ని ప్రతివిద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఈ తరగ తులు వారి భవిష్యత్తులో ఉపయోగ పడే మార్గాన్ని రూపొందించు కోవచ్చునని తెలియజేసినారు, ఇందులో భాగంగా గ్రంథాలయ సిబ్బంది, వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# అందాల పోటీలే కాదు..
# అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి



**హైదరాబాద్ :** అందాల పోటీల మీద పెట్టే ఖర్చు ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలన్నారు. పాతబస్తీ చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సోమవారం నాడు కేటీఆర్ పరిశీలించారు. హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం, ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇదన్నారు. క్షతగాత్రులను, బాధిత కుటుంబసభ్యులను కేటీఆర్ ఓదార్చారు. ప్రభుత్వం అందాల పోటీలపై చూపే శ్రద్ధ, అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై పెడితే బాగుండేదన్నారు. చనిపోయిన తరువాత ఏదో రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో వ్యాపారి కుటుంబం అక్కడే నివాసం ఉంటోంది. దురదృష్టవశాత్తూ అగ్నిప్రమాదం జరిగి, ఒకే కుటుంబంలో ఏకంగా 17 మంది చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వారు జీవనోపాధికి దోహద పడాలంటే భారీ పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుటుంబంలో జరిగిన విషాదం, మరో కుటుంబానికి జరగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ లోనే కాదు జిల్లాల్లోనూ రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో తక్షణం వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయామని బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం తెలియగానే అవసరమైన పరికరాలు లేకుండా అంబులెన్స్, అరకొర నీళ్లతో ఫైరింజన్లు వస్తే ఏం లాభమన్నారు.ఆ కుటుంబంలో 17 మంది చనిపోయినా వారు ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, తమకు చుట్టుపక్కల వారు సాయం చేశారని.. మరో కుటుంబానికి ఈ గతి పట్టకుండా చూడాలని మాత్రమే బాధిత కుటుంబం చెప్పిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉంటే అక్కడ నుండి ఇద్దరు పోలీసులు మాత్రమే వచ్చారు అంటూ బాధిత మహిళ తన గోడు కేటీఆర్‌కు వెళ్లబోసుకున్నారు. నిర్లక్ష్యం కారణంగానే వారి ప్రాణాలు దక్కలేదని, ఆక్సిజన్ మాస్కులు ఉంటే కొందరైనా బతికేవారని అన్నారు.

# జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్
# ఎగ్జిబిటర్స్ వర్సెస్ డిస్ట్రిబ్యూటర్స్



**హైదరాబాద్ :** మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు.పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే..

రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది.

రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి.

రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది.

అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల రిలీజ్ అయ్యే మూవీస్‌కు ఈ నిర్ణయం నిజంగా ఇబ్బందే అనే చెప్పాలి.

జూన్‌లో భారీ మూవీస్మరోవైపు.. జూన్‌లో భారీ మూవీస్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ 'హరిహర వీరమల్లు' జూన్ 12న రిలీజ్ కానుంది. అటు.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన అవెయిటెడ్ మూవీ 'కుబేర' జూన్ 20న రిలీజ్ కానుంది. ఇక మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సైతం జూన్ 27న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. పాన్ ఇండియా మూవీస్ రిలీజ్ కావాల్సిన టైంలో థియేటర్స్ బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్




**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే? తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ? దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం? రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా? అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా? ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు.ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ జరుగుతుందన్నారు.ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని? అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు.దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా? సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది.సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ? ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ?. సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు?!సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది?!

## జూన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

-మొదటిపేజీ తరువాయి

దీపం 2 పథకం ద్వారా లబ్దిదారులకు ఏడాదికి ఇచ్చే 3 సిలిండర్ల సబ్సిడీ మొత్తాన్ని ఒకేసారి ముందుగానే లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని సిఎం అన్నారు. లబ్దిదారులు తమకు కావాల్సినప్పుడు దీపం పథకం కింద సిలిండర్ పొందవచ్చు... అయితే వారికి మూడు సిలిండర్లకు ఇచ్చే మొత్తాన్ని ప్రభుత్వం ముందుగానే చెల్లిస్తుంది. దీపం పథకం లబ్దిదారుల నుంచి ఏజెన్సీ వాళ్లు కానీ, ఇతర స్థాయిల్లో గాని ఎక్కడా డబ్బులు అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉండకూడదన్నారు. మీరు ఈ నెల రేషన్ సరుకులు తీసుకున్నారా... అని ప్రశ్నించగా 74 శాతం మంది అవునని, వాటి నాణ్యతపై ఎలా ఉంది అంటే బాగుందని 76 శాతం మంది చెప్పారు. ఇంటి నంచి చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 60 శాతం మంది అవుననే చెప్పారు. గతంతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ మెరుగైందని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో డ్వాక్రా మహిళలకు తడిచెత్త నిర్వహణ బాధ్యత అప్పగించి... కంపోస్ట్ తయారీ చేపడతామని సిఎం అన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 325 సేవలు అందుతున్నాయి. మన మిత్ర ద్వారా వాట్సాప్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు 45 లక్షల మంది ఈ సేవలను విజయవంతంగా వినియోగించుకున్నారు. జూన్ 12వ తేదీ నాటికి 500 సేవలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అద్భుత క్షేత్రం కాళేశ్వరం

-మొదటిపేజీ తరువాయి

ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

## జూన్ 2న గిరిజన యువతకు 1000 కోట్లు మంజూరు

-మొదటిపేజీ తరువాయి

ఫలితాలు అందిస్తాం. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమం. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని అన్నారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతున్నాం. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని కాపాడుకోండి.. ఇందిరా జలవికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నాం . సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇస్తున్న. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించబోతున్నామని అన్నారు.



## ప్రమాదంలో పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

అవసరమైతే వారి పార్టీ నుంచి సాయాన్ని అందించాలి. అంతే తప్పించి ప్రమాద ఘటనను ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో అగ్ని ప్రమాదం జరిగి దాదాపు పదిహేడు మంది నాలుగు కుటుంబాలకు చెందిన వారు మరణించారు. ఉమ్మడి కుటుంబం. వీరు వ్యాపారులుగా వచ్చి ఇక్కడ స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగి బాధితులు ఒకవైపు రోదిస్తుంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని అంటూ రాజకీయ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం కావాలని ఆ ప్రమాదం చేసినట్లే మాట్లాడటం విచిత్రంగా ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఘటన జరిగినను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా ఒకరకంగా రాజకీయంగా వ్యాఖ్యానించడం ఆశ్చర్యం కలిగించింది. కిషన్ రెడ్డి సాధారణంగా ఎప్పుడూ నోరు జారరు. చాలా ఆచితూచి మాట్లాడతారు. అలాంటి కిషన్ రెడ్డి సహాయ కార్యక్రమాలను అందించడంలో అగ్నిమాపక సిబ్బంది వెంటనే రాలేదన్నారు. అలాగే వారు వచ్చినా నీరు కూడా లేవని, ఆక్సిజన్ కొరత కూడా అగ్నిమాపక సిబ్బంది వద్ద లేవంటూ కిషన్ రెడ్డి అనడం కొంత ఇబ్బందికరంగా అనిపించింది. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అనొచ్చు.అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని కోరవచ్చు. అంతేకాని ప్రభుత్వ సంస్థల ఆలస్యమే ప్రమాద తీవ్రతకు కారణమని అనడం సరికాదంటున్నారు. ఇక నిత్యం ప్రభుత్వంపై ఒంటికాలు మీద లేచే బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఒక అడుగు ముందుకేసి ఈ ప్రమాదానికి బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం అగ్నిప్రమాద శాఖపై సమీక్షచేయకపోవడం, ప్రభుత్వం అలసత్వమే ఇన్నిప్రాణాలు పోవడానికి కారణమని అంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయన్న హరీశ్ రావుకు తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా జరిగిన ప్రమాదాల గురించి మర్చిపోయినట్లుంది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఇరవై ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో అనేక చోట్ల అగ్నిప్రమాదాలు జరిగి పదులసంఖ్యలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మరణించారు. కానీ నాటి ప్రమాదాలను మర్చిపోయి నేడు ప్రభుత్వవైఫల్యమంటూ నిందించడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు.మరో వైపు కాంగ్రెస్ మాత్రం ప్రమాదంపై రాజకీయాలు చేయవద్దని కోరుతుంది.

### అత్యంత వైభవంగా

## ముత్తుమారెమ్మ అగ్ని గుండ ప్రవేశం





**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే19:**
కుప్పం పట్టణములోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ముత్తు మారెమ్మ అగ్నిగుండ ప్రవేశం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్నిగుండాన్ని చూడడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం రాత్రికి పుష్పపల్లకి సేవ నిర్వహించారు.

## హమాలీలను ఆదుకోండి

**జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన వీకోట హమాలేలు.**



**వీకోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే19:**
వీకోటలో నిత్యం లోడింగ్ అన్లోడింగ్ నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న హమాలీలు తమ అవసరమైనటు వంటి కోరికలను వినతి పత్రం రూపంలో జాయింట్ కలెక్టర్‌కి సమర్పించి, హమాలి కార్మికులకు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరం నిర్వహించాలని, హమాలి కార్మికులకు ఉచితముగా ఇళ్ల స్థలాలు ఇచ్చి హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనీ తదితర కోర్కెలును కోరుతూ సోమవారం రోజు చిత్తూరులో జాయింట్ కలెక్టర్ విద్యాదరికి యూనియన్ జిల్లా అధ్యక్షులు చైతన్య, హమాలీ యూనియన్ కార్యదర్శి తంగరాజ్, యూనియన్ నాయకులు కలసి వినతి పత్రం ఇచ్చారు.జూన్ నెలలో వి. కోటలో హమాలీ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. హమాలీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్‌కు ప్రభుత్వ భూమిలో స్థలం ఇవ్వడానికి స్థానిక తహసీల్దార్‌కి సిపార్స్ చేస్తామని జాయింట్ కలెక్టర్ హమాలి నాయకులు హామీ ఇచ్చారు. హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు చైతన్య, కార్యదర్శి తంగ రాజ్‌లు జాయింట్ కలెక్టర్‌కి హమాలీ కార్మికుల జీవన పరిస్థితిని వివరించి బలహీన వర్గాలకు చెందిన వి కోట హమాలీ కార్మికులు 200 మంది గత 30 ఏళ్లకు పైగా హమాలీ పనులు చేస్తున్నారని వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయించాలని విజ్ఞప్తి చేశారు. జాయింట్ కలెక్టర్ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పడంపై హమాలీలు సంతోషం వ్యక్తం చేసినారు.

### తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షుడిగా

## రావిళ్ళ మునిరాజా నాయుడు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే19:**
శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రావిళ్ళ మునిరాజా నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రావిళ్ళ మునిరాజానాయుడుని, మాజీ అధ్యక్షుడు గాలి మురళి నాయుడుని స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మండల నాయకులతో కలిసి సన్మానించారు. అనంతరం గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీ అభివృద్ధికి కృషిచేసి చేసిన గాలి మురళి నాయుడును అభినందించారు. అనంతరం తాజా మాజీ అధ్యక్షులు ఇరువురు కలిసి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి చలపతి నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగల రావి వేపచెట్లులకు వివాహం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే19:**
చౌడేపల్లి మండలంలోని చారాల పంచాయతీ జంగాలపల్లిలో సోమవారం రావి వేపచెట్లులకు కన్నుల పండుగల వివాహాన్ని నిర్వహించారు. జంగాలపల్లికి చెందిన రవి అతని సోదరులు ఆరేళ్లక్రితం గ్రామం నడిబొట్టులు రావి వేప చెట్లకు రచ్చబండ ఏర్పాటు చేసి నాగులరాలను ప్రతిష్ఠించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం రావి వేప చెట్లకు వివాహం చేయించడం, ఆనవాయితీగా వస్తోంది వీటివల్ల లోకం సుభిక్షంగా ఉంటుందని వేద పండితుల మాటను పునికిపుచ్చుకున్న రవి అతని సోదరులు వివాహమహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అసాధారణంగా జరిగే ఈ వివాహానికి గ్రామం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి రావి వేప చెట్టుల వివాహాన్ని తిలకించారు. వేద పండితులు అగ్రహారం ఆనందచార్యుల ఆధ్వర్యంలో వివాహ మహోత్సవాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. అనంతరం నిర్వాహకులచే ఉచిత భోజన వసతి కల్పించారు.

# బస్టాండ్‌ను బాగు చేయండి మహాప్రభో..





**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 20:**
పలమనేరు నియోజకవర్గం వీకోట మండలంలో వర్షం పడేదే అరుదు. అదో అదృష్టం.అలా వర్షాలలో వెనుకబడిన ప్రాంతం వీకోట మండలం. వి.కోటలో ఎప్పుడు వర్షం వచ్చినా ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి చాలా అధ్వాన్నంగానూ. దుర్గంధబరితంగానూ, మారుతోంది. బురదతో చిద్రంగా ఉండటం వలన బస్టాండ్‌ను చూసిన ప్రయాణికులు చీదరించుకుంటూ, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అధ్వాన్నమైన బస్టాండ్‌ను చిత్తూరు జిల్లాలోనే ఎక్కడా చూడలేదని చెప్పుకోవడం విచారకరం. ఇకనైనా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లు దయతలచి బస్టాండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, అభివృద్ధిపరిచి, దుకాణ సముదాయాలను వరుసక్రమంలో నిర్మింపజేసి జిల్లాలోని మిగతా బస్టాండుల మాదిరిగా అభివృద్ధి పరచాలని ప్రయానికులు కోరుతున్నారు.

## ఒకప్పుడు నెట్ బౌలర్.. ఇప్పుడు ఆర్సీబీ ప్రధాన పేసర్!

స్పోర్ట్స్



ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి టైటిల్‌పై గురి పెట్టింది. గతంలో మూడుసార్లు ఆఖరి మెట్టుపై తడబడిన ఆర్సీబీ ఈసారి కప్ కలను సాకారం చేసుకోవాలనే కసితో ఉంది. అందుకోసమే.. కీలకమైన ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు పేస్ దళాన్ని పటిష్టం చేసుకునే పనిలో పడింది. లీగ్ మ్యాచ్‌ల తర్వాత ప్రధాన పేసర్లు లుంగి ఎంగిడి జట్టును వీడనున్న నేపథ్యంలో అతడి స్థానాన్ని పేస్ సంచలనంతో భర్తీ చేసింది. జింబాబ్వేకు చెందిన బ్లెస్సింగ్ ముజరబనికి తమ స్క్వాడ్‌లో చోటు కల్పించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ యాజమాన్యం సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'ఆరు అడుగుల 8 అంగుళాల పొడవుండే బ్లెస్సింగ్ ముజరబని తాత్కాలిక ప్లేయర్‌గా స్క్వాడ్‌తో కలువనున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్క్వాడ్‌కు ఎంపికైన లుంగి ఎంగిడి మే 26న స్వదేశం వెళ్లనున్నాడు. అతడి స్థానంలో 28 ఏళ్ల ఈ జింబాబ్వే పేసర్ ప్లే ఆఫ్స్ మ్యాచులు ఆడనున్నాడు' అని ఆర్సీబీ తెలిపింది. ఈమధ్యే బంగ్లాదేశ్‌పై 10 వికెట్లతో మెరిసిన బ్లెస్సింగ్ తొలిసారి ఐపీఎల్‌లో తన పేస్ పవర్ చూపించేందుకు సిద్ధమవుతున్నాడు.

**లక్నో నెట్ బౌలర్‌గా**

ఇంతకుముందు ఈ స్పీడ్‌స్టర్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అప్పుడు లక్నో హెడ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ ప్రస్తుతం ఆర్సీబీకి కోచింగ్ ఇస్తున్నాడు. అప్పుడు బ్లెస్సింగ్‌తో ఉన్న పరిచయం, అతడి ఫామ్ దృష్ట్యా స్క్వాడ్‌లోకి తీసుకునేందుకు బెంగళూరు యాజయాన్యం అంగీకరించింది.

**ఇంగ్లండ్ టెస్టు తర్వాత**

టీ20ల్లో బ్లెస్సింగ్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకూ 7.28 ఎకనామీతో 127 వికెట్లు పడగొట్టాడీ పొడగరి పేసర్. అత్యుత్తమ ప్రదర్శన 3-8. జింబాబ్వే జట్టులో కీలక ఆటగాడిగా మారిన బ్లెస్సింగ్ ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల మ్యాచ్ ఆడనున్నాడు. మే 22 నుంచి మే 25 వరకు జరిగే ఈ గేమ్ తర్వాత అతడు ఆర్సీబీ స్క్వాడ్‌లో చేరుతాడని సమాచారం. జింబాబ్వేకు చెందిన ఈ యువ పేసర్ ప్లే ఆఫ్స్ పోరులో సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. ఇప్పటికే జోష్ హేజిల్‌వుడ్ దూరం కావడంతో భువనేశ్వర్ జతగా.. ముజరబని నిప్పులు చెరగనున్నాడు.

## 'అవన్నీ రూమర్సే.. ఇంకా నిర్ణయం తీసుకోలేదు'



భారత్-పాక్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే అన్ని క్రికెట్ టోర్నీలకు దూరంగా ఉండాలని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన మంత్రి మొహిసిన్ నఖ్వీ ఏసీసీ చైర్మెన్‌గా ఉండడంతో భారత క్రికెట్ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ జట్ల ఆసియా కప్ నుండి వైదొలుగుతున్నట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. "ఆసియా కప్, మహిళల ఎమర్జింగ్ జట్ల ఆసియా కప్ రెండు ఏసీసీ ఈవెంట్‌లలోనూ పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుందన్న వార్తలు మా దృష్టికి వచ్చాయి. ఈ రోజు ఉదయం నుంచి ఇదే ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ నిరాధరమైన వార్తలు. బీసీసీఐ ఇప్పటివరకు తదుపరి ఏసీసీ ఈవెంట్‌లకు సంబంధించి ఎలాంటి చర్చలు జరపలేదు. అదేవిధంగా ఏసీసీకి ఎటువంటి లేఖ కూడా బీసీసీఐ రాయలేదు. ప్రస్తుతం మా దృష్టింతా ఐపీఎల్, తదుపరి ఇంగ్లండ్ సిరీస్‌లపైనే మాత్రమే ఉంది. ఆసియా కప్ లేదా ఏదైనా ఇతర ఏసీసీ ఈవెంట్‌పైన ఎటువంటి నిర్ణయం తీసుకున్న భారత క్రికెట్ బోర్డు ప్రెస్‌నోట్ కచ్చితంగా విడుదల చేస్తోంది" అని దేవజిత్ సైకియా టైమ్స్ ఆఫ్ ఇం?డియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవజిత్ సైకియా పేర్కొన్నారు. కాగా మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ వచ్చే నెలలో జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో పురుషుల ఆసియా కప్ టోర్నీని నిర్వహిం చనున్నారు. గత ఆసియాకప్ టోర్నీ శ్రీలంక, పాక్‌ల వేదికగా హైబ్రిడ్ మోడల్‌లో జరిగింది.

# పాకిస్తాన్ సరసన గుజరాత్ టైటాన్స్



గుజరాత్ టైటాన్స్ జట్టు పొట్టి క్రికెట్‌లో ఓ అరుదైన రికార్డు సాధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న (మే 18) ఢిల్లీ క్యాపిటల్స్ జరిగిన మ్యాచ్‌లో 200 పరుగుల లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించిన ఈ జట్టు.. పాకిస్తాన్ తర్వాత టీ20ల్లో 200, అంతకుమించిన లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించిన రెండో జట్టుగా నిలిచింది. యావత్ టీ20 ఫార్మాట్ చరిత్రలో ఈ రెండు జట్లే (పాకిస్తాన్, గుజరాత్) ఇప్పటివరకు 200, అంతకుమించిన లక్ష్యాలను వికెట్ కోల్పోకుండా ఛేదించాయి. 2022లో పాకిస్తాన్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో 200కు పైగా లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ఆ మ్యాచ్‌లో నాటి పాక్ కెప్టెన్ అజేయమైన సెంచరీతో (66 బంతుల్లో 110) విధ్వంసం సృష్టించగా.. అతని పార్ట్‌నర్, ప్రస్తుత కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ మెరుపు ఇన్నింగ్స్‌తో (51 బంతుల్లో 88 నాటౌట్) చెలరేగాడు. నిన్నటి మ్యాచ్ విషయానికొస్తే.. ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. కేఎల్ రాహుల్ (65 బంతుల్లో 112 నాటౌట్‌బీ 14 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ సెంచరీతో కదంతొక్కడంతో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ఢిల్లీ ఇన్నింగ్స్‌లో డుప్లెసిస్ 5, అభిషేక్ పోరెల్ 30, అక్షర్ పటేల్ 25, ట్రిస్టన్ స్టబ్స్ 21 (నాటౌట్) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, ప్రసిధ్‌కృష్ణ, సాయికిషోర్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన గుజరాత్.. ఓపెనర్లు సాయి సుదర్శన్ (61 బంతుల్లో 108 నాటౌట్‌బీ 12 ఫోర్లు, 4 సిక్స్‌లు), శుబ్‌మన్ గిల్ (53 బంతుల్లో 93 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) చెలరేగిపోవడంతో 19 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 205 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. ఈ మ్యాచ్‌లో గిల్-సాయి సుదర్శన్ నెలకొల్పిన 205 పరుగుల భాగస్వామ్యం ఐపీఎల్ చరిత్రలో మూడో అత్యుత్తమ ఓపెనిం?గ్ భాగస్వామ్యంగా రికార్డైంది. ఈ సీజన్‌లో గిల్-సాయి జోడీ 839 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి.. లీగ్ చరిత్రలోనే ఓ సీజన్‌లో అత్యధిక పరుగులు జోడించిన భారత జోడీగా రికార్డుల్లోకెక్కింది.